POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

సంచిక 6

వార్షిక చందా 300/-రూ॥

# బదర్

వార పత్రిక

The Weekly BADAR Qadian TELUGU

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

09 ఫిబ్రవరి2017, 11 జమాది ఉల్ అవ్వల్ 1438 హి.ఖ, 09 తబ్లీఘ్1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారము అందించుగాక! *(ఆమీన్)*

**ఒకవేళ మరియమ్మ కుమారుడైన ఏసు నా కాలంలో అవతరించినచో నేను చేసి చూపిన పనులను ఏ మాత్రం చేసి చూపేవారు కాదు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

"ఎవరి అరచేతిలో నా ప్రాణమున్నదో వారిపై ప్రమాణం చేసి తెల్పునదేమనగా, ఒకవేళ మరియమ్మ కుమారుడైన ఏసు నా కాలంలో అవతరించినచో నేను చేసి చూపిన పనులను ఏ మాత్రం చేసి చూపేవారు కాదు. నా ద్వారా బహిర్గతమైన చిహ్నాలను అతనితో ఎన్నడు బహిర్గతమయ్యేవి కావు. అంతేగాకా అల్లాహ్ తాలా అనుగ్రహములను తన కన్న అధికముగా నాపై వర్షించుటను అతడు వీక్షించేవాడు. నేను హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త (స) శిష్యుడినని ప్రకటించుకున్నందుకే అల్లాహ్ తాలా నాకు ఇంతటి స్థాయిని కల్పించినచో, ఆ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థానమును గూర్చి ఒక్కసారి ఆలోచించుము. "**జాలిక ఫజులుల్లాహి యూతీహి మయ్యం షాహు**" ఇచట ఎలాంటి అసూయకు గురి కావలసిన అవసరం లేదు. ఎందుకనగా అల్లాహ్ తాలా చేయదలుచుకున్న కార్యమును తప్పక చేపట్టును. అతనిని ధిక్కరించు వారు కేవలం అతని కోపానికి కారకులు కావడమే గాకా వారు మరణించి నరకానికి వెళ్ళెదరు. సాధారణ మానవులను దేవునిగా పూజించువారు నాశనం చేయబడుదురు. ఆ మహా ప్రవక్త (స)ను స్వీకరించని వారు కూడ నాశనం చేయబడుదురు. నన్ను స్వీకరించిన వారు ధన్యులు. నేను దేవున్ని చేరు మార్గాలన్నింటిలో చివరి మార్గమును. నేను అతని తేజస్సులన్నింటిలో చివరి తేజస్సును. నన్ను స్వీకరించని వారు దురదృష్టవంతులు. ఎందుకనగా నేను లేని మార్గాలన్నియు అంధకారమయంతో కూడినవి."

(రూహాని ఖజాయిన్ సంపుటి 19, కిస్తియే నూహ్ పుట 6)

**122వ జల్సా సాలానా ఖాదియాన్ 2016 సంక్షిప్త నివేదిక**

**అహ్మదియ్యా జమాఅత్ కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో సాఫల్యమైన, శుభములు కల్గిన 122వ వార్షిక బహిరంగ సభ నిర్వాహణ.**

అహ్మదియ్య ముస్లిం టెలివిజను ద్వారా జల్సాలో పాల్గొన్న వారందరిని ఉద్దేశిస్తూ జల్సా ముగింపు కార్యక్రమములో ఐదవ ఖలీఫా గారి విశ్వాస భరితమైన ప్రసంగం. 42 రెండు దేశాల నుండి జల్సాలో పాల్గొన్న అహ్మదీయుల మొత్తం సంఖ్య14,242 మంది.


ఖలీఫా గారి జల్సా ముగింపు కార్యక్రమము సంధర్భముగా లండన్‌లో పాల్గొన్న అహ్మదీయుల సంఖ్య 5,230.

తహజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాన్ బోధనలు, దైవ స్మరణంతో మారుమ్రోగిన పరిసర ప్రాంతాలు. సర్వ ధర్మ సమ్మేళన నిర్వాహణ. అతిథుల పరిచయ ప్రసంగాలు. జాతీయ్య, అంతర్జాతీయ్య భాషలలో సభ కార్యక్రమాల అనువాదములు. 26 వివాహ వేడుకల ప్రకటణ. జమాత్ అహ్మదియ్య ఇండోనేషియా నుండి ప్రత్యేక చార్టర్డ్ విమానంలో 183 మంది అహ్మదీయులు ఆగమనం.

(మూడవ భాగం)

రెండవ రోజు, రెండవ సమావేశం. (మంగళ వారం).

రెండవ రోజు, రెండవ సమావేశము జొహర్, అసర్ నమాజ్‌లు కల్పి సల్పిన తరువాత ప్రారంభమైనది. ఈ సమావేశానికి గౌ॥ మునీర్ అహ్మద్ హాఫిజాబాది, వకీలే ఆలా తహరీకే జదీద్ ఖాదియాన్ గారు అధ్యక్షత వహించగా, గౌ॥ ఫజలే ఉమర్ ఫారూఖ్ గారు విద్యార్థి జామియా అహ్మదియ్య ఖాదియాన్ అల్ హుజురాత్ అధ్యాయము లో గల 12 వ సూక్తి నుండి 18వ సూక్తి వరకు పవిత్ర ఖుర్ఆన్ పఠణము చేయగా, గౌ॥ మౌలాన ఇనాయతుల్లాహ్ ఎడిషనల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ తాలిముల్ ఖుర్ఆన్ వఖ్ఫే ఆర్జి గారు ఆయా సూక్తుల అనువాదమును చదివి



**ఎంతో శ్రద్ధతో జల్సా కార్యక్రమాలను ఆలకిస్తున్న సభికులు**

వినిపించిరి. గౌ॥ ముర్షిద్ అహ్మద్ డార్ మరియు వారి మిత్రులు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) పద్యము

"బతావూం తుమే క్యా కే క్యా చాహతాహుం"

ను మధుర స్వరంతో వినిపించిరి.

తదుపరి గౌ॥ గ్యాని తన్వీర్ అహ్మద్, నాయబ్ నాజిర్ దావతే ఇలల్లాహ్ మర్కజియా ఖాదియాన్ గారు "సర్వ ధర్మ సమ్మేళనమును గౌరవించడం ద్వారనే ప్రపంచ శాంతి సాధ్యం, శాంతి సందేశము దృష్టిలో" అనే శీర్షికపై పంజాబీ భాషలో ఉపన్యసించిరి.

వారు తమ ఉపన్యాసంలో ఈ క్రింది విషయాలను పేర్కొనిరి: అల్లాహ్ తాలా మానవున్ని ఒక ప్రత్యేక లక్ష్యము కోసం సృష్టించగా, నేడు ఆ మానవుడు వినాశనపు గుండంలో పడుటకు పరుగిడుతున్నాడు. నలువైపుల అశాంతి, అభద్రత భావం నెలకొన్నది. ప్రపంచము మూడవ ప్రపంచ యుద్ధమునకు సన్నాహాలు చేసుకొంటుంది. ఒకవేళ ఆ యుద్ధమే జరిగినచో కొన్ని శతాబ్ధాల వరకు ఆ దుష్ప్రభావం మానవున్ని వెన్నంటుతూనే ఉంటుంది. ఈ అభద్రత భావం, యుద్ధ వాతవరణం నెలకొనుటకు గల కారణం ఏమిటి?. ఏ విధముగా మనము ఈ వినాశనం నుండి కాపాడుకోగలము?. ఈ అభద్రత భావంనకు గల ఒక కారణం

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

ధార్మిక వేత్తలు రాజకీయ ప్రయోజనాల కోసం ధర్మాన్ని వాడుకొంటున్నారు. పూజ్యనీయులైన ధార్మిక మార్గదర్శకులపై, వారి గ్రంథాలపై ఆరోపణలు చేస్తు నిందలు వేయుచున్నారు. వాటి వలన వివిధ ధర్మాలకు చెందిన కార్యకర్తలలో అభద్రత భావం నెలకొనుచున్నది. ప్రతి దేశంలో అవతార పురుషుడు అవతరించినాడని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ ద్వారా తెలుపుచున్నాడు. ఏ ధర్మము కూడ ఇతరులపై దౌర్జన్యము చేయమని బోధించ లేదు. ధర్మ గ్రంథాలన్ని ప్రేమాను రాగాలు, ఆప్యాయత అనురాగాలను మాత్రమే బోధించినాయి. జమాఅత్ అహ్మదియ్య అన్ని ధర్మాల అవతారులను గౌరవిస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిజాయితితో అన్ని ధర్మాలకు చెందిన అవతారులను వారి గ్రంథాలను మనస్పూర్తిగా గౌరవించిరి. తమ జమాఅత్ సభ్యులను కూడ వారి విధానాన్నే అనుసరించాలని కోరిరి. నేడు ప్రపంచ శాంతికి మూలం ఒకే ఒక మార్గము గలదు, ఆ మార్గం కేవలం శాంతియుతమైన ఇస్లాం బోధనలను అనుసరించడము వలనే సాధ్యమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తదుపరి వారి ఖలీఫాలు ప్రపంచ శాంతి స్థాపన కోసం చర్యలను కొనసాగిస్తునే ఉన్నారు. హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ (ర) రెండవ ఖలీఫా గారు, తమ కాలంలో అనగా 1928వ సం॥ నుండి సర్వధర్మ సమ్మేళన సభలను నిర్వహించడం ప్రారంభించిరి. జమాఅత్ అహ్మదియ్య ఈ మహా సభల ద్వారా ఇస్లాంపై గల అనుమానాలను, ఆరోపణలను దూరం చేస్తు కేవలం ఇస్లాం యొక్క స్వశ్ఛమైన బోధనలనే ప్రపంచము ముందు ప్రవేశపెట్టుచున్నది. నేడు ప్రపంచమంతయు అల్లకల్లోల స్థితిని కల్గి యున్నది. ఈ పరిస్థితులను కేవలం ధార్మికమును ఆధారం చేసుకొని నెలకొల్పుచున్నారు. అహ్మదియ్య జమాఅత్ 5వ ఉత్తరాధి కారి హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు ప్రపంచ శాంతి కోసం ఎంతగానో కృషి చేయుచున్నారు. ప్రపంచ అగ్ర రాజ్యాలలోని పార్లమెంట్ భవనాలలో ప్రపంచము ఎదుర్కొబోవుచున్న భయంకర విపత్తులను గూర్చి ఆయా దేశాధిపతులకు వివరిస్తున్నారు.

**సర్వ ధర్మ సమ్మేళనపు సమావేశం:**

ప్రతి సంవత్సరము జల్సా సాలాన సమయంలో రెండవ రోజు రెండవ సమావేశంలో వివిధ ధర్మాలకు, రాజకియ పార్టీలకు చెందిన ప్రముఖులు పాల్గొని జమాఅత్ అహ్మదియ్య ప్రపంచ శాంతి కోసం పాటుపడుచున్న విధానాలను, వివిధ సేవ కార్యక్రమాలను గూర్చి వారు తమ తమ అభిప్రాయాలను వ్యక్త పర్చుతుంటారు. గౌ॥ మౌలాన ముహమ్మద్ నసీం ఖాన్ గారు, గౌ॥ మౌలాన తన్వీర్ అహ్మద్ ఖాదిమ్ గారు, గౌ॥ మౌల్వీ ఫజులుర్రహ్మాన్ భట్టి గారు క్రమ క్రమముగా ఈ క్రింది ధార్మిక, రాజకియ వేత్తలను వేదికపైకి ఆహ్వానించి వారి వారి అభిప్రాయాలను వెల్లడించ వలసినదిగా కోరినారు.

(1) గౌ॥ అనురాగ్ సూద్ గారు, (సధ్భావన కమిటి హోషియార్‌పూర్ కన్వినర్) తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: ముందుగా అందరికి అస్సలాము అలైకుం వరహ్మాతుల్లాహి వభర్ ఖాతహు. మీకు ఎల్లప్పడు హుజూర్ గారి మార్గదర్శనం లభిస్తూనే ఉంటుంది. జమాఅత్ అహ్మదియ్య హొషియార్ పూర్‌లో హొమియోపతి డిస్పెన్సరి ప్రారంభించి మానవ సేవలో నిమగ్నమైనది. మేము ఇక్కడికి క్రొత్తగా వచ్చియన సమయంలో ఇంత మంది వివిధ ధర్మాలకు చెందిన వారు ఈ సభలో పాల్గొనేవారు కాదు. కాని నేడు వివిధ ధర్మాలకు చెందిన అనేకులు వీరి వార్షిక బహిరంగ సభలలో పాల్గొంటున్నారు. ఖలీఫా గారిని కూడ నేను లండన్‌లో కలసినాను. ఒకవేళ ప్రపంచీకులందరు ప్రపంచ శాంతి కోసం పాటుపడనిచో తప్పకుండా మూడవ ప్రపంచ యుద్ధము కొనసాగునని హుజూర్ గారు నాకు తెల్పిరి. ఈ వేధికపై అన్ని ధర్మాల ప్రముఖులను గౌరవించడం జరుగుతుంది. ఒకవేళ ఈ విధానమునే ప్రపంచమంతయు అనుసరించినచో ఎక్కడ కూడ ఎలాంటి యుద్ధాలు, అల్లరులు, తగాదలు జరుగవు.

(2) గౌ॥ సర్దార్ జర్నల్ సింగ్ మాహిల్ గారు, ( చేర్మన్ మున్సిఫల్ కమిటి ఖాదియాన్) తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. నేడు ఈ శుభ సంధర్భముగా ప్రపంచములోని 42 దేశాల నుండి ఈ మహా సభలకు విచ్చేసిన అహ్మదియ్య సోదర, సోదరీమణులకు జల్సా అభినందనలు తెల్పుచున్నాను. ఈ జల్సాలను ప్రతి సంవత్సరము వృద్ధి పొందుచూ ప్రేమానురాగాల మధ్య కొనసాగించుకోవాలని నేను దైవాన్ని కోరుకుంటున్నాను. జమాఅత్‌తో మాకు ఎంతో అనుబంధము గలదు. జమాఅత్ ప్రేమించినంతగా మమ్ములను మరెవరు కూడ ప్రేమించలేదు. ఇది స్వచ్ఛమైన జమాఅత్.

(3) గౌ॥ పి.కే సుమంత్ రాయే గారు. ( బిష్ప్ నార్త్ జోన్ ఇండియా) వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: వారు తమ సభ్యులందరి తరుపున జల్సాలో పాల్గొన్న సోదర సోదరీమణులకు జల్సా అభినందనలు తెల్పిరి. ఖాదియాన్‌తో మాకు చాలా అనుబంధము గలదు. ఇక్కడకు రావడం వలన అనేకులు మిత్రులు అయినారు. మేము ఎక్కడికి వెళ్లిన అక్కడ అహ్మదియ్య జమాఅత్ వారితో కలుస్తుంటాము. కశ్మీర్‌లో మా స్కూల్ అగ్నికి ఆహుతి అయినది. జర్మనికి చెందిన అహ్మదియ్య జమాఅత్ సభ్యులు మా పాఠశాల పున :నిర్మాణంలో మాకు ఎంతగానో సహాయం అందించిరి. నేడు ప్రపంచములో ప్రతి చెడుకు ముస్లిమే కారణమని ప్రచారం చేస్తుంటారు. మన ధర్మమును తెలుసుకోవడంతో పాటు మనము ఇతరుల ధర్మమును కూడ తెలుసుకొనుటకు ప్రయత్నించాలనేది నా అబిప్రాయం. ఫలితముగా పరస్పరం ప్రేమానురాగాలు పెరుగును. మనము ఇతరులలో గల లోపాలను చూసే బదులు వారిలో ఉన్న మంచి తనాన్ని గుర్తించి, దానిని అలవర్చుకొనుటకు ప్రయత్నించాలి.

(4) గౌ॥ డాక్టర్ స్వామి ఓదేశ్ పూరి గారు, ( ఏనా, హిమాచల్ ప్రదేశ్) తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చిరి : ఇది 122వ జల్సా సాలాన. మనలో ఎవరు కూడ 122 సంవత్సారాలు గలవారు లేరు. కాని ఈ జల్సాను ప్రారంభించిన వారు నేడు కూడ జీవించే యున్నారు. వారు 122 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తోటను అహ్మదియ్యులు పెంచి, పోషించుచూ నేటి ఈ స్థాయికి తీసుక వచ్చినారు. “ అందరిని ప్రేమించు, ఎవ్వరిని ద్వేషించకు ” అనే నినాదము అందరిది.

(5) గౌ॥ కమాల్ ప్రీత్ జసీ గారు ( ఖాదియాన్ నియోజక వర్గ ఆప్ పార్టి శాషన సభ్యులు) జల్సాలో పాల్గొన్న సభ్యులందరికి అభినందనలు తెల్పుచూ, ఇలాంటి జల్సాలు నిర్వహించడం వలన పరస్పరం ప్రేమాభిమానాలు పెరుగునని తమ అభిప్రాయమును వెల్లడించిరి.

(6) గౌ॥ మాస్టర్ గ్రోకర్మా తాపకీ గారు ( నేపాల్ బుద్దిస్ట్ కమ్యూనిటి మార్గదర్శకులు) తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: నేను హృదయ పూర్వకముగా ఖలీఫా గారికి సలాములు తెల్పుచున్నాను. వారు ప్రపంచమంతట శాంతియుత బోధనలు బోధిస్తున్నారు. వారి మార్గదర్శకం వలన అన్ని ధర్మాల వారిలో ఆప్యాయత అనురాగాలు పెరుగుచున్నాయి. భారతదేశములో అనేక మహాత్ములు జన్మించారు. వారి వలనే ఇక్కడ శాంతి నెలకొని యున్నది. చాలా శుభప్రదమైన, శాంతియుతమైన రోజులు ఇవి. హుజూర్ గారికి శాంతి ప్రదమైన నోబుల్ బహుమానం ఇవ్వాలి.

(7) గౌ॥ సంత్ బాబా సంతోఖ్ సింగ్ గారు (హెడ్ కార్ సేవా సంస్థ పంజాబ్) జల్సా అభినందనలు తెల్పుచూ తమ అభిప్రాయమును ఇట్లు వెల్లడించిరి. ఇది చాలా సంతోషకరమైన రోజు. ఈ సర్వ ధర్మ సమ్మేళనంతో మాకు చాలా పురాతన అనుబంధము గలదు. గురుగోవిందు సింగ్‌జీ ముసల్మానులతో గాకా దౌర్జన్యాన్ని అంతరించుటకు యుద్ధము చేసిరి. ముసల్మాను సోదరులతో మాకు చాలా అనుబంధము గలదు. ఈ ప్రేమా ఇదే విధముగా కొనసాగాలని, హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ తమ లక్ష్య సాధనలో విజయం సాధించాలని నేను అల్లాహ్ తాలాను వేడుకొనుచున్నాను.

(8) గౌ॥ మాస్టర్ మోహన్ లాల్ గారు ( మాజి పంజాబ్ మంత్రి వర్యులు) వారు నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెల్పుచు తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చిరి. ప్రపంచములో మీరు ఎక్కడ ఉన్నా కూడ మీరందరు సంతోషముగానే ఉండాలని నేను కోరుకుంటున్నాను. ఒకవేళ ఈ ప్రపంచమును వినాశనము నుండి రక్షించ దలచినచో ముందు పర్యావరణాన్ని కాపాడుకోవాలి. మనము ఈ భూమిని నివాసయోగ్యముగా తీర్చిదిద్దుకోవాలి. ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటాలి. అల్లాహ్ తాలా వరములను మనము గౌరవించవలెను. మనము అన్ని తెలిసి కూడ ఈ నేలపై విషమును వెదజల్లుచున్నాము. మనము నేలను కాపాడుకుందామనే ప్రతిజ్ఞతో మనము ఇక్కడి నుండి వెళ్ళుదాము. అల్లాహ్ అందరిని కరుణించుగాకా!.

(9) గౌ॥ యాదెందర్ సింగ్ బట్టర్ గారు : (మాజి పంజాబ్ రాష్ట్ర మంత్రి వర్యులు) వారు ఆధ్యాత్మిక మరియు రాజకియ పెద్దలందరికి సలాములు తెల్పుచు తమ అభిప్రాయమును ఇట్లు వ్యక్త పర్చిరి: మా తండ్రి సర్దార్ స్వేలా సింగ్ బట్టర్ గారికి జమాఅత్‌తో చాలా కాలం నుండి అనుబంధము ఉండేది. ఈ అనుబంధమును నిల్పుకోవడం కోసం నేను నా కుటుంబముతో సహా ఈ జల్సాకు వచ్చాను. వారి వంశస్థుల అనుబంధము ఏ జమాఅత్‌తో ముడిబడి యున్నదో తెల్పుటకు నా సంతానాన్ని కూడ ఇక్కడికి తీసుక వచ్చాను. జమాఅత్ అహ్మదియ్య సంపద మా పూర్వికులైన హొవేలా సింగ్ గారి వద్ద న్యాసముగా ఉంచబడినది. హుజూర్ గారికి నోబల్ బహుమానంతో సత్కరించాలనేది నా కోరిక.

(10) గౌ॥ ఫతాహ్ జంగ్ సింగ్ బాజ్వా గారు (కాంగ్రేస్ పార్టి జనరల్ సెక్రటరి) తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: నేను హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారిని ఒక జల్సా సంధర్భమున లండన్‌లో కలిసాను. జల్సాలో పాల్గొన్న సభ్యులను చూసినచో సముద్రము వలే తలపించుచుండెను. హుజూర్ గారి పాదాల చెంత కూర్చొని నేను ఆ జల్సాను వీక్షించాను. ఈ జమాఅత్‌తో మాకు చాలా అనుబంధము గలదు. ఈ జమాఅత్‌తో రాజకీయ పరమైనది గాకుండా, హృదయపరమైన అనుబంధము మాకు ఉండెను. నేను 9వ తరగతి చదువుచున్న కాలంలో గౌ॥ సర్ జఫరుల్లాహ్ ఖాన్ గారు ఖాదియాన్‌కు వచ్చిరి. సర్ జఫరుల్లాహ్ ఖాన్ గారు నాతో , జఫర్ మరియు ఫతహ్ యొక్క అర్థం ఒక్కటే అనగా విజయం అని వారు నాకు తెల్పిరి. వారు నన్ను తన మిత్రులుగా ఎంచుకొనిరి. వారితో ఉత్తర ప్రత్యుత్తరములు కూడ కొనసాగేవి. నేడు నేను ఈ స్థాయికి కేవలం వారి దుఆల వలనే చేరుకున్నాను.

(11) గౌ॥ సర్ధార్ సేవా సింగ్ సిక్వా (అకాలి లీడర్ మరియు షిరోమని గురుద్వారా ప్రబందక్ కమిటి సభ్యులు) గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. ప్రతి సంవత్సరము జమాఅత్ అహ్మదియ్య జల్సాను నిర్వహించడం సంతోషంను కల్గిస్తున్నది. ఈ విషయంలో ఎన్నో జాగ్రతలు పాటిస్తూ జల్సా తగిన ఏర్పాట్లు చేస్తూ జల్సా నిర్వహించడం జరుగుతుంది. కేవలం ఈ ఒక్క రోజే సర్వ ధర్మ సమ్మేళన సమావేశం జరుపకుండా సంవత్సరమంతయు ఈ సమావేశములను నిర్వహిస్తున్నది. హరిమందిర్ గారితో ఉన్నట్లుగానే నాకు ఈ జమాఅత్‌తో అనుబంధము గలదు. హర్ మందిర్ గారి స్థాపన ఒక ముసల్మాను సాధువు మియాఁ మీర్ జీ గారు చేసిరి. ధర్మము అందరిని ఏకం చేస్తుంది. మూడవ ప్రపంచ యుద్ధం నుండి ప్రపంచమును కాపాడడం కోసం జమాఅత్ అహ్మదియ్య ప్రపంచమంతట శాంతి స్థాపన కోసం ప్రయత్నం కొనసాగిస్తున్నది. ఇండోనేషియా నుండి ఒక ప్రత్యేక చార్టర్డ్ విమానం ద్వారా అహ్మదియ్య సభ్యులు ఖాదియాన్ రావడం ఆనందంను కల్గిస్తున్నది.

(12) గౌ॥ హరిందర్ సింగ్ టాహిలి గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: జల్సా పాల్గొన్న సభ్యులందరికి అభినందనలు. నేడు ప్రపంచ మంతట ఈ విధమైన జల్సాలు నిర్వహించినచో ప్రపంచము శాంతియుతంముగా మారును. నేను ఇతర ధర్మాల గ్రంథాలను కూడ అధ్యాయనం చేసాను. ఏ ధర్మములో కూడ విద్వేశపు బోధనలు లేవు. అన్ని ధర్మాలు ప్రేమనే బోధిస్తున్నాయి. 122 సంవత్సారాల క్రితం మిర్జా గారు స్థాపించిన జల్సాలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందముగా ఉన్నది. ఒకవేళ శాంతిని స్థాపించ దలచినచో అందుకు మనమందరం ఏకము కావలెను.

ఈ సమావేశంలో సర్దార్ బూపెందర్ సింగ్ హోలేండ్ మరియు సంత్ బాబా దిలేరు సింగ్ కపూర్తల గార్లను కూడ జమాఅత్ అధికారులు సత్కరించి పంపినారు. ఆ తదుపరి సమావేశ ఆధ్యక్షుల వారి అనుమతితో రెండవ రోజు, రెండవ సమావేశం ముగిసినది.

(పేజి నం 8లో చదువుము)

# జుమా ప్రసంగము

నేడు ప్రపంచములోని ప్రతి నగరము, ప్రతి దేశములో ఒకే ఉద్దేశము కొరకు, ఒకే హస్తముపై ఏకమై ధర్మ ప్రచారము, ప్రజా సేవ కోసము ఖర్చు చేయుటకు ప్రతి సభ్యుడు, జనులు తమ ధనమును ప్రవేశపెట్టు పక్షము, జమాఅత్ ప్రపంచములో ఎక్కడా లేదు. ఇలాంటిది ఒక్క జమాఅత్ మాత్రమే గలదు. అల్లాహ్ తఆలా ఈ ఉద్దేశముతో స్థాపించిన జమాఅతే అది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని జమాఅత్ అది. మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ జమాఅత్ అది. ప్రపంచమంతటా ఇస్లాంను వ్యాపించే కార్యము వారికి అప్పగించబడినది. అది సుమారు గత 128 సం॥ల నుండి ఇస్లాం సేవ, ప్రజా సేవ కొరకు తన ధనమును త్యాగము చేయుచున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్ సభ్యులకు ఈ త్యాగముల అభిరుచి ఎలా కలిగించినారనగా ఒక తరం తరువాత మరో తరం త్యాగములు చేయుచూ వస్తున్నారు. ఇంతే కాక సుదూర దేశముల ప్రజలు, తరువాత వచ్చి చేరినవారు, చేరుచున్నవారు కూడ గత మహానుల త్యాగముల ఈ విషయములను లేదా ఫలానా ఉద్దేశము కొరకు త్యాగము చేయవలసిన అవసరమున్నదని విన్నప్పుడు, అల్లాహ్ తఆలా శాసనమును విన్నప్పుడు ఈ త్యాగముల స్ఫూర్తిని అర్థము చేసుకొని ఆశ్చర్యము కలిగే విధముగా ఉదాహరణలు చూపుచున్నారు. ధనికుల కంటే ఎక్కువ మధ్య తరగతి, నిరుపేదలే త్యాగములు చేయుచున్నారు, ఆశ్చర్యకర ఉదాహరణలు వ్యక్తపరుస్తున్నారు.

జనవరి మొదటి వారంలో వఖ్ఫె జదీద్ క్రొత్త సంవత్సర ప్రకటన చేయు ఆచారము గలదు. ఈ కొన్ని సంఘటనల తరువాత ఇప్పుడు నేను వఖ్ఫె జదీద్ 60వ సంవత్సరమును ప్రకటించుచున్నాను. గత సంవత్సరములోని అల్లాహ్ తఆలా శుభములను అనగా వసూళ్లను కూడ ప్రస్తావిస్తాను. వఖ్ఫె జదీద్ సంవత్సరం 31 డిసెంబర్‌తో ముగుస్తుంది. 31 డిసెంబర్ 2016 తేదీన 59వ సంవత్సరం ముగిసినది. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారము అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచములోని జమాఅతులు 80 లక్షల 20 వేల పౌండ్ల త్యాగమును సమర్పించెను. ఈ త్యాగము గత సంవత్సరం కంటే 11 లక్షల 29 పౌండ్లు అధికం. ప్రపంచములోని జమాఅతులలో వసూలు పరంగా ఈ సంవత్సరం కూడ పాకిస్తాన్ ప్రథమ స్థానంలో గలదు.

అల్లాహ్ తఆలా అనుగ్రహముతో ఈ సంవత్సరం వఖ్ఫే జదీద్‌లో 13 లక్షల 40 వేల చందాదారులు పాల్గొన్నారు. గత సంవత్సరం కంటే ఒక లక్ష ఐదు వేలు అధికం. సంఖ్యలో చేర్పుల ప్రకారం కెనడా, ఇండియా, ఇంగ్లాండ్‌తో పాటు ఆఫ్రికాలో గనీకనాకరి, కేమరూన్, గాంబియా, సెనెగాల్, బేనిన్, నైజీరియా, కోంగొకన్షాసా, బుర్కీనా ఫాసో, తన్జానియా చెప్పుకోదగ్గ పని చేసెను.

భారత్‌లోని మొదటి 10 జమాఅతులు. 1. కరులాయి, 2. కాలికట్, 3. హైద్రాబాద్, 4. పత్తపిరియమ్, 5. ఖాదియాన్, 6. కన్నానూర్ టౌన్, 7. కోల్కత, 8. బంగళూరు, 9. సూలూరు, 10, పైంగాడి.

తాగ్యముల చేయు వీరందరి ధన, జీవితములలో అల్లాహ్ తఆలా అనంత శుభము కలిగించుగాక!. ఇక ముందు కూడ సంబంధిత పదవిదారులు తమ కార్యములను సరిగ్గా చేయుటకు క్రియాశీలకం చేయుగాక! మిగిలిన లోపాలను దూరము చేయుటకు ప్రయత్నించుదురు గాక!

**సయ్యద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 జనవరి 2017 ( 06 సులహ్ 1396 హి.షు) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

స్వంత ఆనందము కొరకు, స్వంత ఉద్దేశముల కొరకు కూడ మానవుడు ధనమును ఖర్చు చేయును. ఎప్పుడో ఒక సారి దాన ధర్మములు కూడ చేయును. కాని నేడు ప్రపంచములోని ప్రతి నగరము, ప్రతి దేశములో ఒకే ఉద్దేశము కొరకు, ఒకే హస్తముపై ఏకమై ధర్మ ప్రచారము, ప్రజా సేవ కోసము ఖర్చు చేయుటకు ప్రతి సభ్యుడు, జనులు తమ ధనమును ప్రవేశపెట్టు పక్షము, జమాఅత్ ప్రపంచములో ఎక్కడా లేదు. ఇలాంటిది ఒక్క జమాఅత్ మాత్రమే గలదు. అల్లాహ్ తఆలా ఈ ఉద్దేశముతో స్థాపించిన జమాఅతే అది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని జమాఅత్ అది. మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ జమాఅత్ అది. ప్రపంచమంతటా ఇస్లాంను వ్యాపించే కార్యము వారికి అప్పగించబడినది. అది సుమారు గత 128 సం॥ల నుండి ఇస్లాం సేవ, ప్రజా సేవ కొరకు తన ధనమును త్యాగము చేయుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఖుర్‌ఆన్ బోధన అనుసారము ధనమును వినియోగించే సరియైన స్థానము, ధన త్యాగ భావమును ఈ జమాఅత్‌నకు తెలిపినందుకే ఇలా జరుగుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

ఇస్లాం ఇప్పుడు అతి క్షీణత స్థితిలో యున్నది. కనుక అల్లాహ్ మార్గములో ఖర్చు చేయాలని నేను పదే పదే ఆదేశించుచున్నాను. బాహ్యాంతర లోపములను చూచి మనసు ఆందోళన చెందుచున్నది. ఇస్లాం ఇతర విపక్ష మతములకు బలైపోవుచున్నది. ఈ స్థితి ఏర్పడినను మనము ఇస్లాం ప్రగతి కొరకు చర్యలు చేపట్టకూడదా? ఈ ఉద్దేశము కొరకే అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించినాడు. దీని ప్రగతి కొరకు శ్రమించుట అల్లాహ్ తఆలా ఆదేశము, అభీష్టమును అనుసరించటయే.

మరల ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కొరకు ఇచ్చిన వానికి కొన్ని రెట్లు పెంచి ఇస్తానని అల్లాహ్ తఆలా వాగ్దానములు కూడ గలవు. ఇహలోకములోనే అతనికి ఎంతో లభించును. ఎంత మేరకు సుఃఖము లభించునో మరణించిన తరువాత పరలోక ఫలితమును కూడ అతడు చూడును. కనుక ఇస్లాం ప్రగతి

కొరకు తమ ధనమును ఖర్చు చేయగలరని ఇప్పుడు నేను మీకందరికి సూచించుచున్నాను.

వారి అనుచరులు ఈ విషయమును అర్థము చేసుకొని తమ ధనమును ధార్మిక అవసరాల కొరకు ప్రవేశ పెట్టినారు. తమ అవసరాలను పట్టించుకోకుండా ధార్మిక అవసరాల కొరకు పోటా పోటీగా త్యాగములు చేసిన చాలా మంది ఉదాహరణలను తమ పుస్తకములు, ప్రవచనములలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించినారు. ఆ కాలంలో వారు (అ) అన్ని పనుల కోసం ప్రకటన చేసేవారు. ఉదా॥ మినారతుల్ మసీహ్ కోసం, లిటరేచర్స్ ప్రచురించడం కోసం, ఇతర అవసరాల కోసం వారు ప్రకటన చేయగా, మున్షి అబ్దుల్ అజీజ్ పట్వారి గారు చేసిన త్యాగాలను గూర్చి వివరిస్తూ వారు (అ) ఇట్లు తెల్పిరి: ఆ కాలంలో నా జమాఅత్‌కు చెందిన ఇద్దరు స్వచ్ఛమైన వ్యక్తులు అనగా, అబ్దుల్ అజీజ్‌గారు, షాది ఖాన్ గారు ఈ కార్యముల కోసం చెల్లించిన చందాను చూసినచో ఇతర మిత్రులు వాస్తవానికి అసూయ చెందెదరు. వారిలో ఒకరు మున్షి అబ్దుల్ అజీజ్ గారు, వీరు జిల్లా గుర్దాసుపూర్ లో పట్వారి వృత్తిని చేపట్టేవారు. వీరికి తక్కువ ఆధాయ వనరులున్నప్పటికి 100 రూపాయలను వారు ఈ కార్యము కోసం చందా చెల్లించిరి. నాకు తెలిసినంత వరకు ఈ 100 రూపాయలను వారు ఎన్నో సంవత్సరాలుగా ప్రోగుచేసుకుంటూ వచ్చి యుండవచ్చును. వీరు ఎందుకు గొప్పవారిలో పేర్కొనబడుచున్నారనగా వీరు మరో కార్యములో కూడ మరో 100 రూపాయలను చందాగా చెల్లించారు, వీరి తరువాత ధైర్యం చేసి చూపిన మరో సజ్జనుడు మియాఀ షాది ఖాన్ గారు. వీరు సియాల్‌కోట్‌కు చెందినవారు మరియు వంట చెరుకును అమ్ముకొని జీవనం గడుపేవారు. గత కార్యము వరకు వీరు 150 రూపాయల చందా చెల్లించినను, మరల ఈ నూతన కార్యము కోసం 200 రుపాయలను చందాగా చెల్లించిరి. వీరికి దైవంపై ఎంతో నమ్మకం గలదు. వారి గృహ సామాగ్రిని చూసినచో వారి ఆస్థియంతయు కేవలం 50 రూపాయలకు మించి ఉండదు. ఈ చందాను చెల్లించుతూ వారు ఇట్లు వ్రాసిరి. కరువు కాటకములు ఏర్పడుచున్నవి, ప్రాపంచిక వ్యాపారములో పెట్టుబడి పెట్టినచో నష్టము వాటిల్లునని గ్రహించి, ఆధ్యాత్మిక వ్యాపారములో పెట్టుబడి పెట్టినచో ప్రయోజనము చేకూరునని భావించి నా వద్ద ఉన్న నగదు మొత్తమును మీ వద్దకు పంపుచున్నాను.

ఈ విధముగానే తమ అవసరాలను ప్రక్కకు పెట్టి ధార్మిక అవసరాలకు ప్రాధాన్యత నిస్తూ, ఎంతో ఉత్సాహంతో చందా చెల్లించి త్యాగాలు చేయువారి అనేకుల పేర్లను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వారి రచనలలో, వారి ఉపదేశముల సంపుటిలలో ప్రస్తావించిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్ సభ్యులకు ఈ త్యాగముల అభిరుచి ఎలా కలిగించినారనగా ఒక తరం తరువాత మరో తరం త్యాగములు చేయుచూ వస్తున్నారు. ఇంతే కాక సుదూర దేశముల ప్రజలు, తరువాత వచ్చి చేరినవారు, చేరుచున్నవారు కూడ గత మహానుల త్యాగముల ఈ విషయములను లేదా ఫలానా ఉద్దేశము కొరకు త్యాగము చేయవలసిన అవసరమున్నదని విన్నప్పుడు, అల్లాహ్ తఆలా శాసనమును విన్నప్పుడు ఈ త్యాగముల స్ఫూర్తిని అర్థము చేసుకొని ఆశ్చర్యము కలిగే విధముగా ఉదాహరణలు చూపుచున్నారు. ధనికుల కంటే ఎక్కువ మధ్య తరగతి, నిరుపేదలే త్యాగములు చేయుచున్నారు, ఆశ్చర్యకర ఉదాహరణలు వ్యక్తపరుస్తున్నారు. మా సాధారణ త్యాగముతో ఏమి జరుగునని వారు భావించరు. అల్లాహ్ తఆలా తెలిపిన ఈ దైవవాక్కును వారు అర్థము చేసుకుంటారు.

وَمَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمُ ابْتِغَآءَ مَرْضَاتِ اللّٰهِ وَتَثْبِيْتًا مِّنْ اَنْفُسِهِمْ كَمَثَلِ جَنَّةٍۭ بِرَبْوَةٍ اَصَابَهَا وَابِلٌ فَاٰتَتْ اُكُلَهَا ضِعْفَيْنِ ۚ فَاِنْ لَّمْ يُصِبْهَا وَابِلٌ فَطَلٌّ ۗ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ۔

అనగా అల్లాహ్ ప్రీతిని కోరుచు, తమ ఆత్మలను శక్తిమంతములను చేసుకొనుటకు తమ సంపదను వినియోగించువారి స్థితి ఎత్తైన ప్రదేశము నందున్న ఉద్యానవనము వంటిది. ఆ తోటపై పెనువాన కురిసినప్పుడు అధికాధి ఫలములను అందించెను. పెనువాన కాక మంచు కురిసినను చాలు. మీరు చేయునదంతయు అల్లాహ్ చూచును. (అల్‌బఖరహ్:266)

నిరుపేదల ఈ త్యాగము తల్ అనగా మంచు వలె గలదు. వీరి సాధారణ త్యాగము వలన తోటకు లభించే కొద్ది తడి అల్లాహ్ తఆలా శుభముతో అనంత ఫలములందించును. మనము ఒక బీద జమాఅత్ అయినను ప్రపంచములోని ప్రతి కోణములో ఇస్లాం ప్రచారము, ప్రజా సేవా కార్యక్రమాలను చేపట్టుచున్నాము. ఇన్ని తక్కువ వనరులతో మీరెలా ఇంత అధిక పనులు చేస్తున్నారని ప్రపంచము ఆశ్చర్య పడే విధముగా అల్లాహ్ తఆలా మన కార్యములలో శుభములు కలిగించుచున్నాడు. వీరు త్యాగములు చేయు ప్రజలైనందున ఇది సాధ్యమైనది. يُنْفِقُوْنَ اَمْوَالَهُمُ ابْتِغَآءَ مَرْضَاتِ اللّٰهِ۔ అనగా వారు తమ ధనమును అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ఖర్చుచేస్తారని అల్లాహ్ తఆలా ఉదహరించిన వారిలో చేరుటకు వీరు ప్రయత్నించుతారు. అల్లాహ్ తఆలా ప్రీతి ఉద్దేశించబడినప్పుడు ఫలములు కూడ చాలా వచ్చును, శుభము కూడ అధికముగా కలుగును. నేడు కూడ ఈ త్యాగముల ఉదాహరణలు గణించలేని సంఖ్యలో గలవు. వాటిలోని కొన్నిటిని నేను ప్రస్తావించుచున్నాను.

ఖాదియాన్ నుండి వేలాది మైళ్ల దూరాన యున్న ఒక బాలిక అహ్మదియ్యత్ నిజమైన ఇస్లాం వడిలోకి రాగానే ఆమె ఆలోచన ఎలా మారిపోతుంది. త్యాగము చేయు భావన ఎలా కలుగునో ఆ బాలిక నోటితోనే విందాము. ఈ బాలిక యుగాండాలో నివాసముంటున్నది. నిరక్షరాస్యురాలు కాదు. విశ్వవిద్యాలయములో చదువుకుంటున్నది. గత జూలైలో విశ్వవిద్యాలయములో ప్రవేశించేముందు కొన్ని వస్తువులు నేను కొనవలసియుండెను. కాని అందుకు నగదు తక్కువ యుండెను. నా చందా కూడ బకాయా యుండెను. కనుక ఆ నగదును నేను చందాలో ఇచ్చివేసితిని. అల్లాహ్ తఆలా తప్పక నాకు సహకరించునని నేను గట్టిగా నమ్ముచుంటిని. నేను చందా చెల్లించినందుకు మనశ్శాంతితో యుంటిని. ఒక నెల తరువాత విశ్వవిద్యాలయము మొదలుగుటకు కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలియుండెను. మా ఒక అత్తమ్మ మా అమ్మకు ఫోన్ చేసి నేనెప్పుడు విశ్వవిద్యాలయమునకు వెళ్లుచున్నానో తెలుసుకొని నన్ను తన ఇంటికి పిలిచెను. నేను సాయంత్రం వారింటికి వెళ్లగా వారు నాకు కొంత నగదు అందించిరి. విశ్వవిద్యాలయ అవసరము కంటే అది ఎన్నో రెట్లు ఎక్కువగా యుండెను. చందాలో ఇచ్చిన నగదు కంటే మొత్తం పది రెట్లు అధికముగా యుండెను. అల్లాహ్ తఆలా నా దుఆ విని నేనూహించని చోట నుండి నాకు సహకరించెను.

భారత దేశము నుండే ఒకరు కేరళలోని మన్జేరి జమాఅత్‌నకు చెందినవారు. వారి గురించి అక్కడి ఇన్స్పెక్టర్ ఖమ్రుద్దీన్ గారిట్లు వ్రాసిరి. వారు రెగ్జిన్ వ్యాపారము చేస్తారు. చందా వఖ్ఫె జదీద్ వసూలు చేయుటకు నేను వారి దుకాణమునకు వెళ్లగా నా నగదు చాలా ఇరికి యున్నందున చాలా కష్టమగుచున్నదని తెలిపిరి. అయినను వారు ఒక భారీ నగదు వ్రాసి చెక్ ఇచ్చిరి. ఇప్పుడు నా అకౌంట్‌లో ఇన్ని రూపాయలు లేవు కాని నేను త్వరగా చెల్లించేందుకు అర్హుడనగుటకు దుఆ చేయగలరని అనిరి. మరుసటి రోజే ఫోన్ చేసి నేను మీకు ఇచ్చిన తరువాత నా ఖాతాలో చాలా నగదు వచ్చినది. కనుక మీరు నా చెక్‌ను విడిపించుకోగలరని చెప్పి ఇదంతా చందా శుభ ఫలితమని, ఇదంతా అల్లాహ్ తఆలా అనుగ్రహమేనని కూడ తెలిపిరి.

తూర్పు ఆఫ్రీకాలోని ఒక దేశము తన్జానియాలో నివసించే ఒక వితంతువు ఉదాహరణ గలదు. ఆమె గురించి అక్కడి అమీర్ ఇట్లు వ్రాసిరి. ఔరంగా టౌన్ ముఅల్లిమ్ గారు ఒక వితంతువు వద్దకు చందా వఖ్ఫె జదీద్ వసూలు చేయుటకు వెళ్లిరి. ప్రస్తుతం నా వద్ద ఏమియును లేదు. కాని ఏదైనా ఏర్పాటు జరిగిన వెంటనే నేను స్వయముగా హాజరై చెల్లిస్తానని ఎంతో ఉద్వేగభరితంగా ఆమె చెప్పిరి. ముఅల్లిమ్ గారు ఇంకా ఇంటికి చేరుకోకముందే ఆమె పది వేల షిలంగ్( రూ॥లు) తీసుకొని హాజరైరి. ఈ నగదు ఒక చోట నుండి వచ్చినందున మీకు చెల్లించాలని భావించి వచ్చినాను అనిరి. నా స్వంత ఖర్చులు తరువాత పూర్తి చేసుకుంటాను. ఇంకా ఇట్లనిరి. నా వాగ్దానము 25 వేలు. మిగతా 15 వేలు కూడ నాకు లభించగానే తీసుకొని వస్తాను. కాని 10 నిమిషాల తరువాత మరల నదగుతో వచ్చి, అల్లాహ్ తఆలా వ్యవహారము చూడండి! నేను అతని మార్గములో 10 వేలు చెల్లించి వెళ్లగా ఇంటికి చేరుకోక ముందే అల్లాహ్ తఆలా నాకు 35 వేల రూ॥లు పంపినాడు. అందులోని 15

**విశ్వాసమును అంగీకరించుచు సత్కార్యమును పొందుటకు దుఆ**

رَبَّنَآ اٰمَنَّا فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ﴿۸۴﴾ وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللّٰهِ وَمَا جَآءَنَا مِنَ الْحَقِّ ۙ وَنَطْمَعُ اَنْ يُّدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصّٰلِحِيْنَ ﴿۸۵﴾

“ఓ మా పోషకుడా! మేము విశ్వసించితిమి, కనుక మమ్ము సాక్ష్యమిచ్చువారిలో వ్రాసుకొనుము. మేము అల్లాహ్‌ను మా వద్దకు వచ్చిన సత్యమును విశ్వసించక యుండుటకు మాకేమయ్యెను. మా పోషకుడు మమ్ములను సన్మార్గముల వర్గములో చేర్చునని మేము ఆశింతుము. (అల్ మాయిద్‌హ్:84,85)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

వేలు బకాయా చందా చెల్లించగా ఇంకా నా దగ్గర 20 వేల రూ॥లు గలవు. ఇది అల్లాహ్ తఆలా ప్రసాదించిన చందా శుభము. ఈ విధముగా వారి విశ్వాసము పెరిగినది.

మరల మధ్య ఆఫ్రికాకు చెందిన కొంగూ దేశ అహ్మదీయులలో త్యాగస్పూర్తి ఏ విధముగా నెలకొన్నదో, ఏ స్థాయిలో వారు త్యాగాలు చేయుచున్నారో తెలియుట కోసం ఒక ఉదాహరణను మీ ముందు ప్రస్తావించెదను. అక్కడి ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి. కాలోc జమాఅత్ స్థాపకులు రమీజ్ గారు, ఒక ప్రచార కర్త సీద్ గారు చుట్టు ప్రక్కల 5 గ్రామాల పర్యటన చేసి ప్రచారం చేసిరి. నేడు అచటి పరిస్థితులు బాగుగా లేవు. దేశ పరిస్థితులు, సెక్యూరిటి సమస్యలు ఉన్నప్పటికీ వారు ఈ 5 గ్రామాలను పర్యటించిరి. వారి ఆర్థిక పరిస్థితులు సరిగా లేకున్ననూ పర్యటన సమయంలో పుణ్యఫలం కోసం ప్రయాణ ఖర్చులను కూడ వారే భరించిరి. అంతేగాకా వారు పర్యటన సమయంలో వఖ్ఫేజదీద్ చందా 56వేల రూపాయలను వసూలు చేసి జమా చేసిరి. మరల వారు ఇట్లు తెల్పిరి: నేను ఒక పురాతన అహ్మదీయుడిని, వారు అధికముగా 15 నుండి 20 సంవత్సరాల పురాతన అహ్మదీయులు మాత్రమే. కావున ఇక్కడి నవయువకుల కోసం నేను ఆదర్శ వంతునిగా నిలువవలెనని వారు భావించిరి. వారి వయస్సు 60 సంవత్సరాలు. అయినా కూడా చాలా శ్రమించి ప్రచార కార్యక్రమము నిర్వహించేవారు. పైగా ఇతరులను చందా చెల్లించమని ప్రోత్సహించేవారు. ఈ స్పూర్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను విశ్వసించిన వారిలో గలదు. రహదారులు కూడ సరిగా లేనటువంటి సుదూర ప్రాంతాలలో ఉంటారు. వాస్తవముగా చెప్పదలచినచో అక్కడ రహదారులే లేవు. నీటి పడవలపై చాలా దూరం ప్రయాణం చేస్తారు.

పశ్చిమ ఆఫ్రికాలోని ఒక దేశము బేనిన్‌లోని ఒక అహ్మదీయుని ఉదాహరణ చూడండి! ఇంకా సంవత్సరం కూడ గడవక ముందే త్యాగ స్పూర్తి భావన ఎంత ప్రామాణిక స్థాయికి చేరినది. ఇది పాతవారికి కూడ ఆదర్శమే. అక్కడి ముబల్లిఘ్ ముజఫ్ఫర్ గారిట్లు వ్రాసిరి. కర్నూని రీజన్‌లోని ఒక గ్రామము డికాంబేలో ఈ సంవత్సరం జమాఅత్ ఏర్పాటైనది. ఇక్కడి నివాసులు మత్స్యకారులైనందున సాధారణంగా చేపలు పట్టుకొని విక్రయిస్తుంటారు. ఇదే వారి ఆదాయ మార్గము. స్థానిక ప్రచారకడు చందా గురించి వారికి తెలిపెను. ఆర్థికంగా బలహీనంగా యున్న ఒక అహ్మదీ వెనువెంటనే ఆచరించుచూ ఒక వెయ్యి ఫ్రాంక్ నగదు చెల్లించి ఇట్లనిరి. నా పరిస్థితులు మంచిగా లేవు. అయినను ఏ జమాఅత్‌లో చేరినామో దాని తరఫున ఒక పిలుపు ఇవ్వబడినప్పుడు దానిలో చేరకుండా యుండుట మంచిది కాదని నేను భావించినాననిరి.

ఖిలాఫత్ పట్ల గల అనుబంధము మరియు జుమా ప్రసంగాల ప్రభావం ప్రజలపై ఎంతగా పడుతుందో, ఫలితముగా వారిలో ఎతంటి త్యాగ స్పూర్తి కల్గుతుందో తెలియుటకు నేను పశ్చిమ ఆఫ్రికాకు చెందిన బుర్కీనా ఫాసో దేశ నవయువకుల ఉదాహరణను మీముందు ప్రస్తావించెదను, వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించి చాలా కాలం కానప్పటికి వారిలో విశ్వాస ప్రామాణికము ఏ స్థాయికి చేరినదో ఒక్కసారి గమనించండి. అక్కడి ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి: అక్కడి ఖిఫోర్ రీజన్‌లో గత సంవత్సరపు చివరి జుమా ప్రసంగం డిసంబర్ 30, 2016 నాడు నూతన సంవత్సరమును గూర్చి ఆ జుమా ప్రసంగంలోనే వివరించాను. ఆ ప్రసంగమును విన్న ఆ నూతన అహ్మదీయులు వెంటనే వారు తమ గృహాలకు వెళ్ళి నూతన సంవత్సర వేడుక కోసం వారు దాచుకున్న నగదును వఖ్ఫే జదీద్ చందా కోసం చెల్లించిస్తూ, వారిట్లు తెల్పిరి, వర్తమాన ఖలీఫా గారు నూతన సంవత్సర వేడుకను జరుపుకొను విధానమును మాకు వివరించినారు. అందుకే మేము ఈ నగదును చందాకు చెల్లించుచున్నాము. రాత్రి పూట తహజ్జుద్ నమాజ్ సల్పుచూ నూతన సంవత్సరమును ఆహ్వానించెదము. ఆ విధముగా వారు ఆ రోజు సుమారు 76వేల ఫ్రాంక్ సీఫాలను చందాగా చెల్లించిరి.

మరల పశ్చిమ ఆఫ్రికాకే చెందిన మరొక దేశం ఐవరి కోస్ట్‌కు చెందిన ఒక చిన్న గ్రామములో జమాఅత్ సభ్యులు చేసిన త్యాగాల స్పూర్తిని గూర్చి మీకు వివరించెదను. అక్కడి ముఅల్లిమ్ గారు ఇట్లు వ్రాసిరి: బవాకే రీజన్‌కు చెందిన ఒక గ్రామములో ఈ సంవత్సరమే జమాఅత్ స్థాపించబడినది. ఆ నూతన అహ్మదీయులను వఖ్ఫే జదీద్ మరియు జల్సా సాలాన చందాలో భాగస్వాములు కావాలని వారిని సూచిస్తూ, వర్తమాన ఖలీఫా గారు వఖ్ఫే జదీద్ మరియు తహరీకే జదీద్ చందాలలో తప్పక భాగస్వాములు కావాలని అహ్మదీయులందరిని కోరినారని తెలుపినాను. అక్కడి వారందరు పేద వారైనందున వారు కొంత మేరకు మాత్రమే చందా చెల్లించెదరని నేను భావించాను. కాని ఫలితము నా అంచనాకు మించి లభించినది. ఆ గ్రామములోని ప్రతి ఒక్కరు తమ తమ వఖ్ఫేజదీద్ చందాను చెల్లించడమే గాకుండా ఒక వ్యక్తి 600 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి జల్సా సాలానాలో పాల్గొన్నారు.

త్యాగాల స్పూర్తి మరియు అల్లాహ్ తాలా అనుగ్రహములను గూర్చి మరొక ఉదాహరణను మీ ముందు ప్రస్తావించెదను. తంజానియా దేశంలో నేటికి అన్ని ప్రాంతాలలో విద్యుత్ ప్రసారాలు సరిగా లేవు. అందువలనే కొందరు చిన్న చిన్న సోలార్ పానెల్‌ను తీసుకొని ఒకటి, రెండు విద్యుత్ దీపాలను వెలిగించు కుంటారు. మన ఒక అహ్మదీ సోదరుడు కూడ ఒక సోలార్ పానెల్ ద్వారా సెల్‌ఫోన్ చార్జింగ్ చేస్తూ జీవనం గడుపేవాడు. అతనికి వచ్చే ఆదాయం ప్రకారం క్రమం తప్పకుండా చెందా చెల్లించేవాడు. ఒకరోజు మన ముఅల్లిమ్ గారు చందా చెల్లించమని సూచించిరి. అందుకు ఆ యువకుడు గత కొద్ది రోజులుగా నేను ఈ రెండువేల నగదును జమా ఆర్జించాను కావున ఈ నగదును అల్లాహ్ మార్గములో సమర్పించెదనని తెల్పుచూ ఆ నగదును చెందాకు చెల్లించెను. అందుకు మన మౌల్వీ గారు ఈ నగదునంత చందాకు చెల్లించినచో గృహ ఖర్చులకు, పిల్లల పోషణ ఏ విధముగా చేయుదురని ప్రశ్నించగా, అల్లాహ్ తాలాయే సంపదను అందించును. అతడే ఏదో ఒక మార్గమును మాకు చూపునని సమాధానం ఇచ్చెను. ఆ తరువాత ఆ మౌల్వీ గారు మరల ఇట్లు తెల్పిరి: నేను వారి వద్ద నగదు తీసుకొని చందా రసీద్ ఇస్తుండగానే చాలా మంది తమ ఫోన్‌లను చార్జి ంగ్ చేసుకొనుటకు వారి వద్దకు వచ్చిరి. ఫలితముగా వారు చందా ఇచ్చిన దానికన్న అధికముగానే వారికి ధనము ప్రోగైనది. అందుకు ఆ అహ్మదియ్య మిత్రుడు మౌల్వీ గారితో ఇట్లనెను. చూడండి మౌల్వీ సాబ్, అల్లాహ్ మార్గములో చందా ఇవ్వడం వలన ఎంత లాభము చేకూరినదో, నేను అతని మార్గములో ఇచ్చిన చందా కన్న అధికముగా అతడు నాకు ఇచ్చినాడు.

త్యాగాలు చేయువారికి అల్లాహ్ తాలా ఏ విధముగా అనుగ్రహించునో అందుకు తగిన కొన్ని విశ్వాస వాక్యలను కూడ నేను మీ ముందు ప్రస్తావించెదను. తంజానియా రీజన్‌కు చెందిన ఒక జమాఅత్‌లో ఒక జమాఅత్ మిత్రుని కుమారునికి మలేరియా విష జ్వరం వచ్చినది. ఆ కుమారుడి వైద్యం కోసం వారి వద్ద కేవలం 1500 రూపాయలే వారి వద్ద ఉండెను. సెక్రటరి మాల్ వారి ఇంటికి వెళ్ళి చందా చెల్లించమని తెలుపగా వెంటనే వారు తన వద్ద ఉన్న ఆ నగదును చందా చెల్లించిరి. ముందుగా వారి మదిలో చెందా చెల్లించినచో వైద్యానికి నగదు ఎక్కడి నుండి వచ్చునని ఆలోచించెను. కాని తరువాత అల్లాహ్ తాలా మార్గములో ఖర్చు చేసినచో అల్లాహ్ తాలాయే స్వయముగా వైద్యానికి తగిన ఏర్పాట్లు చేయునని ఆలోచించెను. ఫలితముగా వారి పెద్ద కుమారుడు ఆ అహ్మదియ్య మిత్రునికి ఫోన్ చేసి ఇంటి ఖర్చుల కోసం 80 వేల రూపాయలను పంపిస్తున్నట్లుగా తెలుపెను. ఆ నగదుతో వారి చిన్న కుమారుడి వైద్యమేగాకా, ఇతర అవసరాలు కూడ పూర్తి

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యానీ, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



గావించబడినవి. అందుకు ఆ అహ్మదియ్య మిత్రుడు అల్లాహ్ తాలా ఎన్నో రెట్లు అధికముగా నాకు ఆర్థిక సహాయమును అందించెనని సగర్వముగా తెలుపసాగెను. ఈ విధముగా వారు ఈ వాక్యను ఇతరులకు తెలియపర్చుతూ, ప్రాంతీయ అహ్మదీయులకు చందా యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలుపడం ప్రారంభించెను.

మరల పశ్చిమ ఆఫ్రికాకే చెందిన మరొక వ్యక్తి త్యాగ ప్రామాణికమును గూర్చిన వాక్యను మీ ముందు వివరించెదను. అక్కడి ముభల్లిఘ్ అహ్మద్ బిలాల్ గారు ఇట్లు వ్రాసిరి: సికా సోర్ రీజన్‌కు చెందిన ఒక మిత్రుడు 2013లో అహ్మదియ్యత్‌ను స్వీకరించెను. అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్న సమయంలో వారు ఎన్నో ఆర్థిక ఇబ్బందులలో, ఎన్నో కుటుంబ సమస్యలలో చిక్కుకొనిరి. వారి పదవి విరమణ సమయం కూడ సమీపిస్తుండెను. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత వారికి చందా యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలిసినది. అందువలన క్రమం తప్పకుండా చందా చెల్లించెదనని తనలో తానే ప్రతిజ్ఞ చేసుకొని, క్రమం తప్పకుండా చందా చెల్లించ సాగెను. ఇబ్బందులు ఎదురైనా కూడ తన స్థోమతకు అనుగుణముగా చందా చెల్లించడం ప్రారంభించెను. చందా శుభముల వలన మరియు అల్లాహ్ తాలా కృపవలన చూస్తుండగానే వారి కష్టాలు ఒక్కొక్కటి దూరం అవుతూపోయాయి. గృహ సమస్యలు కూడ దూరమైయినాయి. ప్రభుత్వం వారు వారి వృత్తిలో ఉన్నత స్థాయిని కల్పించారు.వారి పదవి విరమణను కూడ ప్రభుత్వం రద్దు చేసినది. ప్రస్థుతం వారు వసియ్యత్ వ్యవస్థలో భాగస్వాములైనారు.

సేరలేవన్ నుండి మునీర్ హుస్సేన్ ముభల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి: వాజే బూకు చెందిన ఒక జమాఅత్‌లో ఒక అహ్మది మహిళ నాలుగు వేల లేవన్ (రూపాయలు) చందా వాగ్దానం చేసినది. కాని వారి ఆధాయ మార్గం మాత్రం నామ మాత్రం గానే ఉండేది. వారు ఒక చిన్న పాటి తోటను పెంచుకొని అందులో కాసే కాయలను అమ్ముకొని జీవనం గడుపేవారు. చందా వసూలు చేయడం కోసం సెక్రటరి మాల్ వారి వద్దకు వెళ్ళగా, వారు చందా కోసం కూడ బెట్టిన నగదును వారి కుమారులలో ఒకరు తీసి ఖర్చు చేసెను. ఈ విషయమును తెలుసుకున్న ఆ మహిళ ఆందోళన చెంద సాగినది. ఆ మహిళ విశ్వాసం కూడ చూడండి. వారి ఒక కుమారుడు మద్యపు దుకాణంలో పని చేస్తుండేవాడు. వారికి తప్పని పరిస్థితులు ఎదురు కావచ్చును లేదా ఆ కుమారుడు అహ్మదియ్యత్‌ను స్వీకరించక పోవచ్చును. ఆ కుమారుడు చందా చెల్లించుటకు నగదును బదులుగా ఇచ్చెదనని తెలుపగా, ఆ మహిళ నీ సంపాదన సక్రమమైన మార్గములోనిది కాదు. దాని అవసరం నాకు లేదని తిరస్కరించినది. ఇది ఆ మహిళ విశ్వాసపు పౌరుషం. అయినా కూడ వారిపట్ల అల్లాహ్ తాలా సహాయం చూడుము. భక్తుడు కేవలం భగవంతుడి ప్రీతిని కోరుకున్నప్పుడు అల్లాహ్ తాలా ఏ విధముగా వారికి వెన్నంటు ఉండునో చూడుము. అదే సమయంలో ఒక అపరిచిత వ్యక్తి వచ్చి 10వేల లేవన్ (రూపాయలను) ఆ మహిళకు ఇవ్వడం జరుగుతుంది. అందులో వారు 4 వేల లెవన్ (రూపాయలను ) ఆ మహిళ చెందా చెల్లించి, ఈ నగదును కేవలం చందా చెల్లించుట కోసమే అల్లాహ్ తాలా నా వద్దకు పంపించినాడని తెల్పినది. అంతేగాకా నూతన సంవత్సరము కోసం 10వేల లెవన్ ను చందాగా చెల్లించుటకు వాగ్దానము చేసినది.

సెరిలేవన్ నుండి మన ముభల్లిఘ్ అఖీల్ గారు ఈ విధముగా వ్రాసిరి: బూ రీజన్‌కు చెందిన ఒక నూతన అహ్మదీయ మిత్రుని భూ వివాదం చాలా కాలం నుండి కొనసాగుచున్నది. ప్రత్యర్థి చాలా పేరు ప్రఖ్యాతలు గలవాడు. చూడడానికి వాజ్యము గెలుపొందు మార్గములు కనిపించడం లేదు. ఆ సమయంలోనే వారు ధన త్యాగాల శుభములను గూర్చి మస్జిద్‌లో ఒక సమావేశంలో వినెను. ఆ నూతన అహ్మదీయుడు ఇలా తెలిపెను. నేను మస్జిద్‌లో ధన త్యాగముల శుభములను గూర్చి విన్న తరువాత నేను కూడ చందా చెల్లించాలని భావించాను. బహుశ ఆ అహ్మదియ్య మిత్రుడు క్రైస్తవ ధర్మము నుండి అహ్మదియ్యత్‌ను స్వీకరించి ఉండవచ్చును. చెందా చెల్లించినచో తన భూ వివాదం ముగిసిపోవునని భావించెను. ఫలితముగా ఆ అహ్మదియ్య మిత్రుడు తన శక్తి సామర్థ్యమును అనుసరించి చెందా చెల్లించెను. కొంత కాలం తరువాత చూడడానికి అసాధ్యమనిపించే ఆ భూ వివాదపు తీర్పు మన అహ్మది మిత్రుని పక్షములో వచ్చినది. ఆ తరువాత ఆ మిత్రుడు ఈ తీర్పు కేవలం చందా యొక్క శుభముల వలనే వచ్చినదని ప్రచారం చేయసాగెను.

కొంగోకన్సాసా నుండి ముబల్లిఘ్ షాహిద్ గారిట్లు వ్రాసిరి. ఒక స్త్రీ చిన్న స్థాయిలో వ్యాపారము చేస్తారు. దేశ పరిస్థితుల వలన ఈ వ్యాపారములో లాభము కలుగదని సంవత్సరం మొదలైనప్పుడు భావించిరి. ఆమె ఇట్లు తెలిపిరి. అందుకే సంవత్సరం ఆరంభములోనే నేను చందా వఖ్ఫె జదీద్ చెల్లించి అల్లాహ్ తఆలాతో చేసిన వ్యాపారములో నష్టము రాదని నేను భావించినాను. అల్లాహ్ తఆలా కృపానుసారము వ్యాపారములో లాభము కలిగినది. ప్రస్థుత దేశ పరిస్థితుల ప్రభావము పడకుండా వ్యాపారములో ఎలాంటి నష్టము రాలేదు.

అహ్మదీయుల త్యాగములు ఇతరులపై ఎంత ప్రభావము పడును. ఇది కూడ ప్రచారమునకు మార్గములను తెరుచును. బంగ్లాదేశ్ అమీర్ గారిట్లు వ్రాసిరి. ముగ్గురు స్నేహితులు ప్రచారము పొందుచుండిరి. కాని ఎంత ప్రచారము చేసినా బైఅత్ చేయుటకు ఆసక్తి చూపేవారు కాదు. గత శుక్రవారము వీరు ముగ్గురు మస్జిద్‌నకు వచ్చిరి. జుమా ఖుత్బాలో వఖ్ఫె జదీద్ గురించి శ్రద్ధ వహించబడెను. కనుక జుమా నమాజ్ తరువాత చందా చెల్లించుటకు ప్రజలు వరుసలు కట్టి నిలబడిరి. ప్రచారము పొందుచున్న ఆ మిత్రులు ఈ దృశ్యమును చూచి చందా తీసుకొనుటకు మా మౌల్వీల గొంతు, నాలుకలు ఎండిపోతాయి. అయినను ప్రజలు చందా చెల్లించరు. ఇక్కడ ఒక చిన్న ప్రకటన చేయగానే చందా చెల్లించుటకు మంది వరుసలు కట్టి నిలబడిరి. ఇదే నిజమైన ఇస్లాం స్ఫూర్తి. ఆ ముగ్గురు మిత్రులు ఈ దృశ్యమును చూచి అక్కడే బైఅత్ చేసిరి. వఖ్ఫె జదీద్ శాఖలో చందా కూడ చెల్లించిరి.

మరల బెనీన్ రీజన్‌కు చెందిన ముఅల్లిమ్ అబ్దుల్లాహ్ గారు ఇట్లు వ్రాసిరి. పపజా అనే ఒక నూతన జమాఅత్‌లో చందా వసూలు చేస్తుండగా, ఒక నూతన అహ్మదీయ మిత్రుడు హాజి అబూబకర్ గారు ఈ చందాను ఎక్కడా?, ఏ విధముగా ఖర్చు చేయుదురని ప్రశ్నించెను. వారికి అహ్మదియ్య జమాఅత్ ఆర్థిక వ్యవస్థ గురించి ఏ మాత్రం తెలియదు. కావున వారికి మస్జిద్‌ల నిర్మాణం కోసం, పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదము కోసం, ధార్మిక గ్రంథాల ప్రచురణ కోసం, మరియు హాస్పటల్స్, స్కూల్స్, అనాథ శరణాలయాలు మొ॥ నవి నిర్మించెదరని అంతేగాకుండా చందా ద్వార ఏకమైన ధనమునంతయు కేవలం ధార్మిక కార్యకలాపాల కోసం, ధార్మిక విజయము కోసం మాత్రమే వినియోగించ బడుతుందని వారికి తెల్పినాము. అందుకు అబూబకర్ గారు మౌల్వీలు మా వద్ద జకాత్ మరియు ధానమును సేకరించుటకు వచ్చేవారు. కాని వారు ప్రోగుచేసిన ధనమును ఎక్కడ ఖర్చు

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

చేయుదురో ఏనాడు మాకు తెలుపలేదు. ఆ తరువాత వారు వెంటనే చందా చెల్లిస్తూ ఇకపై నేను జమాఅత్ చందాలలో అందరికన్న అధికముగా చెల్లించుటకు ప్రయత్నించెదనని కూడ తెల్పిరి. మొత్తానికి నేటి కాలంలో కూడ అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారికి త్యాగాలను చేయు అనుచర సమాజంను అనుగ్రహించెను. నూతనంగా అహ్మదియ్యత్‌ను స్వీకరించినను కొన్ని రోజులలోనే వారు అల్లాహ్ తాలా ధార్మిక వ్యవస్థ కోసం త్యాగాలు చేయుటకు సిద్ధపడుచుంటారు. కాని ఉత్తమ స్థితిలో ఉన్న వారు వీరిని చూసి ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఎంతో ఆశ్చర్యకరమైన విషయం. వాస్తవానికి అల్లాహ్ తాలా వారికి ఎన్నో రకాల వెసులుబాటును కల్పించడం జరిగినది. ధనిక దేశాలలో ఉన్నప్పటికి వారి ఆర్థిక త్యాగాలు నామ మాత్రముగానే ఉంటాయి. మొత్తానికి ఇక్కడ కూడ అసాధారణ త్యాగాలు చేయువారు ఎందరో ఉన్నారు. కాని ప్రపంచములో గల కొందరు ధనికులు ఈ అంశం వైపు శ్రద్ధ చూపడం లేదు. వారు కూడ ఇటు వైపు శ్రద్ధను కనబర్చాలి.

జనవరి మొదటి వారంలో వఖ్ఫె జదీద్ క్రొత్త సంవత్సర ప్రకటన చేయు ఆచారము గలదు. ఈ కొన్ని సంఘటనల తరువాత ఇప్పుడు నేను వఖ్ఫె జదీద్ 60వ సంవత్సరమును ప్రకటించుచున్నాను. గత సంవత్సరములోని అల్లాహ్ తఆలా శుభములను అనగా వసూళ్లను కూడ ప్రస్తావిస్తాను. వఖ్ఫె జదీద్ సంవత్సరం 31 డిసంబర్‌తో ముగుస్తుంది. 31 డిసంబర్ 2016 తేదీన 59వ సంవత్సరం ముగిసినది. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారము అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచములోని జమాఅతులు 80 లక్షల 20 వేల పౌండ్ల త్యాగమును సమర్పించెను. ఈ త్యాగము గత సంవత్సరం కంటే 11 లక్షల 29 పౌండ్లు అధికం. ప్రపంచములోని జమాఅతులలో వసూలు పరంగా ఈ సంవత్సరం కూడ పాకిస్తాన్ ప్రథమ స్థానంలో గలదు.

ప్రాంతీయ కరెన్సి ప్రకారం గత సంవత్సరమును పోల్చుకున్నచో ఈ సంవత్సరము చాలా వరకు వృద్ధి సాధించడం జరిగినది. వృద్ధి సాధించిన దేశాలలో ఘూనా దేశం ప్రథమ స్థానంలో గలదు. పశ్చిమ ఆఫ్రికాకు చెందిన ఘూనా మొదటి స్థానంలో ఉండగా, జర్మని ఆ తరువాత పాకిస్తాన్, కెనడాలు గలవు. ఆఫ్రికా దేశాలలో త్యాగ స్ఫూర్తిని ప్రదర్శించి తనకంటూ ఒక స్థానము ఏర్పర్చుకున్న దేశాలు మాలి, బుర్కీనా ఫాసో, లైబీరియా, దక్షిణా ఆఫ్రికా, సెరిలేవన్, బెనిన్ మొ॥నవి.

పాకిస్తాన్‌ను విడిచి మొత్తమ్మీద వసూలు పరంగా విదేశాలలోని మొదటి 10 జమాఅత్‌లు ఇట్లు గలవు. 1. ఇంగ్లాండ్, 2. జర్మని, 3. అమెరికా, 4. కెనడా, 5. భారత దేశము, 6. ఆస్ట్రేలియా, 7. మిడిల్ ఈస్ట్, 8. ఇండోనేషియా, 9వ స్థానంలో కూడ మిడిల్ ఈస్ట్‌లోని ఒక దేశము గలదు. 10 ఘూనా. అనంతరం బెల్జియం, ఆ తరువాత స్విట్జర్ ల్యాండ్ గలవు.

తలసరి చెల్లింపు ప్రకారము అమెరికా మొదటి స్థానంలో వుండగా తరువాత స్విట్జర్ ల్యాండ్, తరువాత ఫిన్‌ల్యాండ్, తరువాత ఆస్ట్రేలియా, సింగపూర్, ఫ్రాన్స్, తరువాత జర్మని, తరువాత ట్రినిడాడ్, తరువాత బెల్జియం, తరువాత కెనడా. ఇంగ్లాండ్ మొదటి స్థానంలో నిలిచినను తలసరి చెల్లింపులో వెనుకబడియున్నది. అల్లాహ్ తఆలా అనుగ్రహముతో ఈ సంవత్సరం వఖ్ఫే జదీద్‌లో 13 లక్షల 40 వేల చందాదారులు పాల్గొన్నారు. గత సంవత్సరం కంటే ఒక లక్ష ఐదు వేలు అధికం. సంఖ్యలో చేర్పుల ప్రకారం కెనడా, ఇండియా, ఇంగ్లాండ్‌తో పాటు ఆఫ్రికాలో గనీకనాకరి, కేమరూన్, గాంబియా, సెనెగాల్, బేనిన్, నైజీరియా, కోంగొకన్షాసా, బుర్కీనా ఫాసో, తన్జానియా చెప్పుకోదగ్గ పని చేసెను. నైజీరియా ఈ సంవత్సరము అంతగా శ్రద్ధ కనబర్చలేదు. ఎందుకనగా వారి సంఖ్యలో చాలా వరకు తగ్గుముఖం పట్టినది. ఒకవేళ కేవలం నైజీరియాలో గల అహ్మదీయులందరని ఈ చందాలో చేర్చినచో ఈ సంఖ్య నేడు 13 లక్షల 40 వేలకు బదులు 14 లక్షల వరకు చేరుకునేది. దీని అర్థం అక్కడ చాలా అశ్రద్ధను కనబర్చడం జరిగినది. లేదా నివేధికను సరిగా తయారు చేయలేదు, జమాఅత్ సభ్యుల విశ్వాసంను పరిశీలించినచో వారిలో ఎలాంటి భేదము మనకు కానరాదు. అది ఆఫ్రికా దేశాలే అయినను, లేదా ఇతర దేశాలే అయినను వారిని సరిగా సంప్రదించలేక పోయారు. సాధారణముగా సెక్రటరిలే అశ్రద్ధను చూపిస్తారు. రబ్వా నుండి ఒక మిత్రుడు నాకు ఉత్తరము వ్రాసెను. మా వీదికి చెందిన సెక్రటరి తన వద్దకు వచ్చి వఖ్ఫే జదీద్ వాగ్దానంలో మీ పేరు లేదు, మీరు చెల్లించినట్లు లేదని తెల్పడం జరిగినది. నేను క్రమం తప్పకుండా చందా చెల్లిస్తుంటాను నా పేరు లేకపోవడం ఏమిటి?. ఈ సంవత్సరం మా వీధిలో ఎన్నుకోబడిన సెక్రటరి చాలా నిర్లక్ష్యము చూపించెను. సరిగా వాగ్దానాలు తీసుకోలేదు. సరిగా వసూలు చేయలేదు.

దీనిని బట్టి సెక్రటరీల నిర్లక్ష్యం వలన జమాఅత్ సభ్యులు తమ చందాను చెల్లించకుండా పోతారు. ఈ పరిస్థితియే నైజీరియాలో జరిగినదని నేను భావిస్తున్నాను. అదే విధముగా అమెరికాలో కూడ సభ్యుల సంఖ్య తగ్గుముఖం పట్టినది. వాస్తవానికి అక్కడ తగ్గుముఖం పట్టే పరిస్థితులు ఏమి లేవు. అదే విధముగా నైజీరియాలో కూడ తగ్గుముఖం పట్టుటకు సరైన కారణం ఏమియు ఉండదు. వాస్తవానికి అక్కడ సంఖ్య పెరుగవలసి యున్నది. కాని అమెరికాలో తలసరి ఆధాయంను మాత్రం చాలా వరకు పెంచారు. మాషా అల్లాహ్. ఫలితముగా మొదటి స్థానములో ఉన్నది. కావున గత సంవత్సరముతో పోల్చినచో ఈ సంవత్సరము సంఖ్యలో తగ్గుముఖం పట్టిన దేశాలన్ని ఇటువైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. తమ లోపాలను సవరించుకొనుము. ప్రజలలో లోపాలు లేవు, సేవకులలోనే లోపాలు గలవు. వఖ్ఫే జదీద్ శాఖలో యువకుల చందా అని కూడ ఒక శాఖ గలదు. ఆ శాఖల దృష్ట్యా లాహెూర్ ప్రథమ స్థానంలో ఆ తరువాత రబ్వా, ఆ తరువాత కరాచి, ఆ తరువాత జమాఅత్‌ల పరంగా చూసినచో ఇస్లామాబాద్ ప్రథమ స్థానంలో, ఆ తరువాత గుజ్రన్ వాలా, గుజరాత్, ముల్తాన్, ఉమర్ కోట్, హైదరాబాద్, పేషావర్, మీర్ పూర్, ఓకాడా, డేరా ఘాజి ఖాన్. మొ॥నవి.

అత్ఫాల్ శాఖ దృష్ట్యా లాహెూర్ ప్రథమ స్థానంలో, రబ్వా రెండవ స్థానంలో, కరాచి మూడవ స్థానంలో, సియాల్కోట్ నాల్గవ స్థానం, రావల్‌పిండి 5వ స్థానంలో ఆ తరువాత గుజ్రన్‌వాలా, హైదారాబాద్, డేరా ఘాజి ఖాన్, కోటిలి, స్వతంత్ర కశ్మీర్,మీరాపూర్ , ముల్తాన్, బహావులంగర్ మొ॥నవి.

చందా వసూలు ప్రకారం ఇంగ్లాండ్‌లోని 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు: విస్టర్ పార్క్, మస్జిద్ ఫజల్, దక్షణ బర్మింగహము, పట్నీ, రినజ్ పార్క్ బ్రేయిడ్‌ఫోడ్, న్యూ ముల్డన్, గ్లాస్కో, పశ్చిమ బర్మింగహము, జిలంఘమ్.

రీజన్స్ ప్రకారం పరిగణలోకి తీసుకున్నచో లండన్ బి మొదటి స్థానంలో, లండన్ ఏ రెండవ స్థానంలో ఆ తరువాత మిడ్‌లీడ్, నార్త్ ఈస్ట్, సౌత్ ఈస్ట్.

వసూలు ప్రకారం జర్మనీలోని 5 ముఖ్య జమాఅత్‌లు హెంబర్గ, ఫ్రేంక్ఫాట్, వజ్బాదీన్, మోర్ ఫల్డన్ వల్డాఫ్, డస్టన్ బాఖ్. చందా వసూలు ప్రకారం 10 ముఖ్య జమాఅత్‌లు ఈ విధముగా గలవు: రోయిడర్, మార్క్, నోవైష్, ఫ్రేడ్ బర్గ, నీడా ఫ్లోర్జ్, హైం హోనావ్, కోలోన్, కోబులంజ్, లోంగంజ్, మహ్ది ఆబాద్.

అమెరికాకు చెందిన మొదటి 10 ముఖ్య జమాఅత్‌లు: సిలికాన్, వ్యాలి, సౌయిటల్, డైట్రాంట్, స్లోర్ సిక్రైయిన్ సెంట్రల్, తూర్పు వర్జీనియా, డిలీష్, వోల్‌స్టన్, ఫ్లాడ్‌లిఫియా, లారల్.

కెనడాకు చెందిన ముఖ్య పట్టణ జమాఅత్‌లు: కెలిగిరి, పీస్ విలేజ్, వాన్, వెంకోవూర్, మసిసాగా. ఇవి గాకా మరో ముఖ్య జమాఅత్‌లు: దర్‌హం, హామిల్టన్ ఈస్ట్, సస్కాటోన్ సౌత్, సస్కాటోన్ నార్త్, వెండ్‌సర్, లైడ్ మింష్టర్, ఆట్వా ఈస్ట్, బేయిరి, రిజాయినా.

అత్ఫాల్ పరంగా ముఖ్య జమాఅత్‌లు: బ్రేడ్‌పోర్ దర్‌హం, బ్రేడ్ పోర్డ్, సస్కాటోన్ సౌత్, సస్కాటోన్ నార్త్, లైడ్ మింష్టర్, రిజాయినాలు గలవు. కెలిగిరి, పీస్ విలెజ్, బ్రాంటన్, వాన్, వేస్ట్రాన్.

భారత్‌లోని 10 రాష్ట్రములు ఇట్లు గలవు. 1. కేరళ, 2. జమ్మూ కశ్మీర్, 3.తమిళనాడు, 4. కర్ణాటక, 5.తెలంగాణ, 6.ఒడిశా, 7. పశ్చిమబెంగాల్, 8. పంజాబ్, 9. ఉత్తర ప్రదేశ్, 10. మహారాష్ట్ర.

భారత్‌లోని మొదటి 10 జమాఅతులు. 1. కరులాయి, 2. కాలికట్, 3. హైద్రాబాద్, 4. పత్తపిరియమ్, 5. ఖాదియాన్, 6. కన్నానూర్ టౌన్, 7. కోల్కత, 8. బంగళూరు, 9. సూలూరు, 10, పైంగాడి.

ఆస్ట్రేలియాలో గల ముఖ్య జమాఅత్‌లు, కాసిల్ మిల్, వజ్‌బిన్, లోగాన్, మాజిన్ పార్క్, పీరోక్, పీజత్, ఆడిలైడ్ సౌత్, ఫిలంటన్, కెంబర్ లాంగ్, వరమ్, ఆడిలైడ్ వెస్ట్.

తాగ్యముల చేయు వీరందరి ధన, జీవితములలో అల్లాహ్ తఆలా అనంత శుభము కలిగించుగాక!. ఇక ముందు కూడ సంబంధిత పదవిదారులు తమ కార్యములను సరిగ్గా చేయుటకు క్రియాశీలకం చేయుగాక! మిగిలిన లోపాలను దూరము చేయుటకు ప్రయత్నించుదురు గాక! ప్రత్యేకంగా అధిక సంఖ్యలో చేర్చవలెను. కొద్ది నగదు చెల్లించి చేర్చినా ప్రతి ఒక్కరని చేర్పించుట అనివార్యము.

☆☆☆☆☆




EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org


REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian
బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday 09, FEB 2017 Issue No. 6

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-







జల్సా సాలాన ముగింపు కార్యక్రమము సందర్భముగా స్థానికముగా గౌ॥ ముహమ్మద్ ఇనాం ఘోరి నాజిర్ ఆలా గారు దుఆ చేయిస్తున్న దృశ్యం. దుఆలో పాల్గొన్న సభికులు. హుజూర్ గారి జల్సా ముగింపు ప్రసంగమునకు ముందు ఎం.టి.ఏ ద్వారా జల్సా డాక్యుమెంటరి చూస్తున్న సభికులు.

**మూడవ రోజు మొదటి సమావేశం ( బుధవారం):-**

మూడవ రోజు నాటి మొదటి సమావేశంనకు గౌ॥ షిరాజ్ అహ్మద్ ఎడిషనల్ నాజిర్ ఆలా జునూబి హింద్ ఖాదియాన్ గారు అధ్యక్షత వహించగా, గౌ॥ హాఫిజ్ నఖీబుల్ అమీన్ మోఅల్లిమ్ నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ తాలిముల్ ఖుర్ఆన్ వఖ్ఫే ఆర్జి గారు అన్నహల్ అధ్యాయపు 90వ సూక్తి నుండి 92వ సూక్తి వరకు పఠించి, ఆయా సుక్తుల అనువాదమును చదివి వినిపించిరి. ఆ తదుపరి గౌ॥ రిజ్వాన్ అహ్మద్ నాసిర్ జామియా అహ్మదియ్య ఉపాధ్యాయులు హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ నాలుగవ ఖలీఫా గారి పద్యము

దో ఘడి సబర్ సే కామ్‌లో సాథియో...............

ను మధుర స్వరంతో చదివి వినిపించిరి.

ఈ సమావేశములో మొదటి ఉపన్యాసము గౌ॥ మౌలానా సుల్తాన్ అహ్మద్ జఫర్ నాజిమ్ ఇర్షాద్ వఖ్ఫే జదీద్ గారు " సీరత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలామము. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అభిమానంలో అర్పితం" అనే శీర్షికపై ఉపన్యసించిరి. వారు తమ ఉపన్యాసంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చూపిన అభిమానం, విధేయతలతో కూడిన ఎన్నో విశ్వాసభరితమైన వాక్యలు వినిపిస్తూ, వారు (అ) తమను తాము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమలో పూర్తిగా లీనం చేసుకున్నారని నిరూపించిరి.

ఈ సమావేశపు రెండవ ఉపన్యాసము గౌ॥ మౌలానా అతావుల్ ముజీబ్ లోన్ నాయబ్ నాజిర్ నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్ " జమాఅత్ అహ్మదియ్య , పవిత్ర ఖుర్ఆన్ సేవ" అనే శీర్షికపై ఉపన్యసించిరి. వారు తమ ఉపన్యాసంలో చివరి కాలంలో ముసల్మానుల దీనస్థితి, పవిత్ర ఖుర్ఆన్ బోధనల నుండి దూరమవడం, పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా విడనాడడంను గూర్చి వివరిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ద్వారనే ఇస్లాం పునరుద్ధరణ జరుగునని తెల్పిరి. అంతేగాకా జమాఅత్ అహ్మదియ్య చేయుచున్న పవిత్ర ఖుర్ఆన్ యొక్క సేవలను గూర్చి క్లుప్తముగా వివరిస్తూ, నేడు 5వ ఖలీఫా గారి శుభప్రదమైన కాలంలో కూడ అహ్మదియ్య జమాఅత్ సేవలు మిన్నంటి పోవుచున్నవని, ప్రపంచములో శాంతి సామరస్యములను స్థిరపర్చుటకు మార్గదర్శనము చేయుచున్నారు.

ఉపన్యాసం తదనంతరం జల్సాలో పాల్గొన్న ప్రముఖులలో గౌ॥ అవ్‌నాష్ రాయే కన్నా, హొషియార్ పూర్ బీజేపి ఉప అధ్యక్షలు మరియు రెడ్ క్రాస్ సొసైటి చేర్మన్ గారు తమ అభిప్రాయమును జల్సాలో పాల్గొన్న అతతిథులకు అభినందనలు తెలియజేస్తూ ఇట్లు తెల్పిరి: ఈ జల్సా వరన్పరం ప్రేమాభిమానాలను పెంచుటకు, శాంతి సామరస్యాలను స్థాపించుటకు ఒక విద్యాలయముగా నిలుస్తున్నది. ధర్మము మానవులను పరిపూర్ణ మానవులుగా తీర్చిదిద్దుటకే ఏర్పాటు చేయబడినది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ 5వ ఖలీఫా గారిని 2017వ సంవత్సరము ఖాదియాన్ జల్సాకు ఆహ్వానిస్తున్నాము.

వారి తరువాత గౌ॥ సర్దార్ ప్రతాప్ సింగ్ బాజ్వా రాజ్యసభ సభ్యులు ఖాదియాన్ గారు జమాఅత్ అహ్మదియ్య సేవలను కొనియాడుచూ తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: నేను అనేక ఇతర దేశాలలో పర్యటించాను. అహ్మదీయులు నివసిస్తున్న ప్రాంతాలలో వారు తమ ఉత్తమ నడవడిక ద్వారా తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును కల్గియున్నారు. వారు తమ సత్కార్యముల వలన, వారి విశ్వాసం వలన, వారు చేయుచున్న మానవ సేవా కార్యక్రమాల వలన అన్ని చోట్ల పొగడబడుచున్నారు.

ఈ సమావేశపు మూడవ ఉపన్యాసము గౌ॥ మౌలానా మఖ్సూద్ అహ్మద్ భట్టి ముబల్లిఘ్ ఇంచార్జ్ శ్రీనగర్ జమ్ము & కశ్మీర్ " అహ్మదియ్యత్, స్వచ్ఛమైన ఇస్లాం " అనే శీర్షికపై ఉపన్యసించిరి. వారు తమ ఉపన్యాసంలో అహ్మదియ్య జమాఅత్ స్థాపనలో గల ముఖ్య ఉద్దేశములను గూర్చి వివరిస్తూ, ఈ జమాఅత్ కూడ ఇతర ధార్మిక వ్యవస్తల వలే కష్టాలను ఓర్పుతో, సహనంతో భరించాలనే తత్వంను ప్రస్తావించిరి. వారు జమాఅత్ అహ్మదియ్య పై చేయుచున్న దౌర్జన్యమును గూర్చి వివరిస్తూ అనేక సమయాలలో అహ్మదియ్య సభ్యులు సహనంతో, ఓర్పుతో నెలకొల్పిన త్యాగాల స్ఫూర్తుల విశ్వాస భరిత అంశాలను వినిపించిరి. ఆ తరువాత అధ్యక్షుల వారి అనుమతితో మూడవ రోజు, మొదటి సభ ముగించబడినది.

మూడవ రోజు, రెండవ సమావేశం:

జల్సా మూడవ రోజు రెండవ సమావేశమునకు గౌ॥ మౌలాన జలాలొద్దిన్ నయ్యర్ సదర్ సదర్ అంజుమన్ అహ్మదియ్య గారు అధ్యక్షత వహించిరి. గౌ॥ ఉస్మాన్ పాషా గారు ఆలే ఇమ్రాన్ అధ్యాయపు 103వ సూక్తి నుండి 106వ సూక్తి వరకు పఠించగా, ఆయా సూక్తుల ఉర్దూ అనువాదము గౌ॥ తాహిర్ అహ్మద్ తారీఖ్ నాయబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియా గారు చదివి వినిపించిరి. ఆ తదుపరి గౌ॥ కామ్రాన్ అహ్మద్ రాజోరి జమ్ము గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యము

హమే ఉస్ యార్ సే తక్వా అతా హై,

ను మధుర స్వరంతో వినిపించిరి.

ఆ తరువాత భారతదేశములో గల ప్రముఖ రాజకీయ, సామాజిక వేత్తల నుండి జల్సా సాలానా విజయవంతమైనందున అభినందనలతో కూడిన సందేశాలను సభికుల ముందు చదువి వినిపించడం జరిగినది. ఆ సందేశాలు పంపు వారిలో గౌ॥ ప్రణబ్ ముఖర్జి భారతదేశ రాష్ట్రపతి గారు, గౌ॥ నరెందర్ మోడి, భారత దేశ ప్రధాన మంత్రివర్యులు గారు, ప్రముఖులలో ముఖ్యమైన వారు. వారే గాకా ఈ క్రింద పేర్కొనబడిన ప్రముఖులు కూడ తమ సందేశాలను పంపుచూ, జల్సా జయప్రదము పొందాలని ఆకాంక్షించిరి.

(1) గౌ॥ మన్మోహన్ సింగ్ గారు భారతదేశ మాజి ప్రధాన మంత్రివర్యులు.

(2) గౌ॥ సురేశ్ ప్రభూ గారు రైల్వే శాఖ మంత్రి వర్యులు.

(3) గౌ॥ ముక్తార్ అబ్బాసీ నఖ్వీ గారు భారతదేశ అల్పసంఖ్యాక వర్గ వ్యవహార శాఖ మంత్రులు,

(4) గౌ॥ కుల్ రాజ్ మిషర్ గారు ,

(5) గౌ॥ అనంత్ కుమార్ గారు భాతరదేశ పార్లమెంట్ వ్యవహారల శాఖ మంత్రి వర్యులు.

(6) గౌ॥ రాజీవ్ ప్రతాప్ రెడ్డి గారు, భారతీయ జనతా పార్టి జనరల్ సెక్రటరి.

(7) గౌ॥ కిరణ్ రాజీవ్ గారు, కేంద్రీయ అంతర్గత వ్యవహారల శాఖ మంత్రి వర్యులు.

(8) గౌ॥ సుదెందర్ గౌడా గారు కేంద్రియా న్యాయ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు.

(9) గౌ॥ మనోహర్ పార్కర్ గారు కేంద్రీయ డిపెన్స్ శాఖ మంత్రి వర్యులు. (10) గౌ॥ అభిజీత్ ముఖర్జి గారు తండ్రి గౌ॥ ప్రణబ్ ముఖర్జి పార్లమెంట్ సభ్యులు.

గౌ॥సిరాజ్ అహ్మద్ ఎడిషనల్ నాజిర్ ఆలా జునూబీ హింద్ మరియు గౌ॥ నాజిర్ ఉమూరే ఖారిజా గారు పైన పేర్కొనబడిన సందేశాలను చదువి వినిపించిరి.

ఆ తరువాత గౌ॥ ముహమ్మద్ ఇనాం ఘోరి నాజిర్ ఆలా ఖాదియాన్ గారు జల్సా అన్ని విధాలుగా విజయవంతము కావడంతో ముందుగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచు, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెలియజేసిరి. జల్సా కోసం ఏర్పాటు చేయబడిన నిర్వాహన శాఖలన్నింటితో పాటు జల్సాలో పాల్గొన్న సభ్యులకు, జల్సాను విజయవంతము చేసిన అహ్మదీయులకు, అహ్మదీయేతరులకు, ముస్లిమేతరులకు, ప్రభుత్వ అధికారులకు, నగటు వ్యక్తులకు కూడ కృతజ్ఞతలు తెలియజేసిరి. అధ్యక్షుల వారి దుఆ మరియు ముగింపు పదాలతో ఈ మూడవ రోజు రెండవ సమావేశపు మొదటి ఘట్టము పూర్తి అయినది.

తరువాత ఎం.టి.ఏ ద్వార ప్రత్యక్షముగా ప్రసారమయ్యే హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జల్సా సాలానా ప్రసంగంను వినుటకు జల్సా ప్రాంగణములో అతిథులందరు తమ తమ స్థానాలలో కూర్చొని యుండిరి. హుజూర్ అన్వర్ గారి ప్రసంగమునకు ముందు ఎం.టి.ఏ ద్వారా జల్సా సాలానను గూర్చి ఒక సంక్షిప్త కార్యక్రమమును ఎం.టి.ఏ - ఇండియా ద్వారా ప్రసారం చేయడం జరిగినది. ఆ కార్యక్రమములో జల్సాకు చెందిన అనేక కార్యకలాపాలను గూర్చి కొన్ని కొన్ని దృశ్యాలను చూపించబడినాయి. అంతేగాకా ఖాదియాన్ దారుల్ అమాన్‌లో జల్సా యొక్క మూడు రోజులు రాత్రింభవళ్ళు నిర్వహించిన కార్యక్రమాలను గూర్చి ఆ కార్యక్రమములో తెలుపడం జరిగినది.

☆☆☆

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz